RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...


చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 327 పేజీలు - 08 శనివారం 18 అక్టోబర్ 2025

## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

### - ఆక్రమణ చెరవు నుంచి రక్షించిన హైడ్రా




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్ గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ కమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

- తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం
- 2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం
- భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం



**తొలి అక్షరం/వాషింగ్టన్,అక్టోబర్ 17:** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మిగతా2లో...

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

- ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
- భారీగా ఆయుధాలు అప్పగింత
- వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం



**తొలి అక్షరం/రాయపూర్, అక్టోబర్ 17:** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 మిగతా2లో...

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

- బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్
- బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్17:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మిగతా2లో...

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం




## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

- ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు
- గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా







## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

### - ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు మిగతా2లో...

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు


- వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష
- జాలర్లకు మేలు చేసే నిర్ణయాలపై పవన్ ఆరా



**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 17:** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై శుక్రవారం) పవన్ కల్యాణ్ మిగతా2లో...

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

- పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
- రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను మిగతా2లో...

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో మిగతా2లో...




## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

### - ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెళి ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్ మిగతా2లో...

## భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

- ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత



# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

(మొదటి పేజీ తరువాయి)

రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# కోటా కోసం పోరుబాట.. నేడే బీసీల బంద్

- 42% రిజర్వేషన్ సాధనకు 'బంద్ ఫర్ జస్టిస్'
- విజయవంతం చేయాలని బీసీ జేఏసీ పిలుపు
- ఇప్పటికే పార్టీలు, కుల, ప్రజాసంఘాల మద్దతు
- బీసీ కోటా కోసం సీపీఎం రాజ్‌భవన్ ముట్టడి
- బంద్‌కు మద్దతుగా ఆటో ర్యాలీ

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్17:** రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు అంతా సిద్ధమయ్యారు. అఖిలపక్షాలు మద్దతు తెలిపాయి. కుల, ప్రజాసంఘాలు సంఘీభావంగా నిలిచాయి. బంద్ విజయవంతం కోసం ఊరూరా బీసీ ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. బంద్‌లో పాల్గొనాల్సిందిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం మరింత ఊపునిచ్చినట్టయింది. దీంతో శనివారం నిర్వహించనున్న బంద్ వాతావరణం శుక్రవారం నుంచే కనిపించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట బీసీ సంఘాల జేఏసీ శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపుతో సకలజనుల మద్దతు వెల్లువెత్తుతున్నది. బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించగా, సుప్రీంకోర్టులో సర్కార్‌కు చుక్కెదురైంది.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎలాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టీ జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు.

## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. శనివారం జరిగే తెలంగాణ బంద్‌లో పార్టీలు, సంఘాలకు అతీతంగా శ్రేణులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

- 26మంది కొత్త మంత్రుల ప్రమాణం
- క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు



**తొలి అక్షరం/గాంధీనగర్,అక్టోబర్ 17:** గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం 26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా ప్రక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 17:** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చుని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. యన సూచనలను అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారులపై గిరిజనుల దాడి

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్17:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

## నేటి రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

● ఎబీసీ సంఘాల జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్



**తొలి అక్షరం/గణపురం:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ జిల్లా కో-కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ పిలుపునిచ్చారు. జిల్లా బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సన్నాహకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను న్యాయస్థానం నిలిపివేయడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం బీసీ సామాజిక వర్గాల ఆకాంక్షలకు విరుద్ధమని, రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి ఎదురవుతున్న సవాళ్లను సంఘటిత పోరాటంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ సంఘాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు ఈ బంద్‌కు సహకరించాలని మల్లికార్జున్ కోరారు. రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని, ఈ బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా బీసీల హక్కులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో మండల జేఏసీ చైర్మన్ గా బత్తిని శివశంకర్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గా పెంచాల రవీందర్, కో చైర్మన్లుగా కందుకూరి బ్రహ్మచారి, గొర్రె రవి యాదవ్, ఉల్లంగుల రాజు, మార్క కుమార్ గౌడ్, ఎర్రగొల్ల రాజు యదవ్, మామిడి రమేష్, కాంబత్తుల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ వర్కింగ్ చైర్మన్ గట్ల రాజన్న, మహిళా చైర్మన్ మేకల రజిత, మహిళా వర్కింగ్ చైర్మన్ జంబోజు పద్మావతి, కో చైర్మన్ తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో ముందస్తు దీపావళి సంబురాలు




**తొలి అక్షరం/గణపురం/అక్టోబర్ 18:** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి ఒకటి. కులం, మతం, జాతి విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే క్రమంలో భాగంగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పాఠశాల ఆవరణమంతా దేదీప్యమానలంకరణ గా మార్చి, లక్ష్మీదేవి పూజ చేసి విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం లోకకంతకుడైన నరకాసురుని అధర్మ కృత్యాలను అరికట్టడానికి ఆనాడు సత్యభామ సంహరించిన మాదిరి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర వధ నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ దీపావళి అంటే "దీపాల వరుస" అని,చీకటిని పారద్రోలి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేయడమని, దీపం దైవ స్వరూపమని, ప్రతి వ్యక్తి తన జీవితంలో సత్ప్రవర్తన అనే దీపాన్ని వెలిగించాలని తెలియజేసి, స్వీట్ల పంపిణీ తో పాటు, టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇనుగుర్తి ఎంఆర్‌పి, ఎస్ఎంఆర్ఓకు వినతి పత్రం సీఎస్‌జే పై దాడి దేశ గౌరవంపై మచ్చ

"న్యాయంపై దాడి ప్రజాస్వామ్యంపై యుద్ధం" - యాకన్నా వ్యాఖ్య

మండలవ్యాప్తంగా కార్యకర్తలతో నిరసన ర్యాలీ

3తహసీల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కంద్రం-రాష్ట్రం వెంటనే చర్యలు తీసుకోవాలన్న గట్టిపిలుపు

నిందితులపై దండనాత్మక చర్యలు తప్పవని హెచ్చరిక



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 18:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడి దేశ న్యాయవ్యవస్థకు ఎదురుదెబ్బ అని పేర్కొంటూ, ఇనుగుర్తి మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వెల్లువెత్తింది. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెడుపాక యాకన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బలమైన కంఠం వినిపించింది. నిరసన అనంతరం తహసీల్దార్ (ఎమ్మార్వో) కు మెమోరాండం అందజేసి, న్యాయమూర్తుల భద్రతను పటిష్ఠం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై నిర్దాక్షిణ్య చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతకు భంగం కలిగించే ఏ చర్యనైనా దేశ ప్రజలు సహించరని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జునురి బాబురావు, తమ్మడపల్లి యాదగిరి, దేవులపల్లి మధు, సలీమ్ రామ్, జంపయ్య, శ్రీ సంతు సేవాలాల్, మండల అధ్యక్షులు జాటోత్ హరిచంద్, నాయక్ నరేష్, గుజ్జునూరి కృష్ణ, కృష్ణ కాంత్, సురేష్, జానీ, సలీమ్, యాకన్నా, సుదీర్, సలీమ్ పాల్గొన్నారు.

## రేపటి బీసీల జేఏసీ బంద్‌కు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

● ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్

● ఈ నెల18వ తేదీన తెలంగాణ బంద్‌ను విజయవంతం చేద్దాం



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను విధిగా నిర్వహించాలని,బీసీ జేఏసీల పిలుపు మేరకు 18న రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమానికి అన్ని కుల సంఘాలతో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నాం. అన్ని విద్యా సంస్థలు, కిరణం షాప్ లు, బస్సులు, ఆటోలు అన్ని ప్రైవేటు వాహనాలు, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు సినిమా హాల్ లు పెట్రోల్ పంపు లు బంద్ ను పాటించాలి విజ్ఞప్తి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని బంద్ చేసి షాద్ నగర్ తాలూకా లో బంద్ ను సంపూర్ణంగా పాటించి విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు.

## బీసీ హక్కుల కోసం ఈరోజు బంద్ సమగ్ర విజయమే లక్ష్యం

● 42% రిజర్వేషన్ల కోసం రాష్ట్రవ్యాప్త ఆందోళన

● అన్ని పార్టీలకు, సంఘాలకు ఐక్యత పిలుపు

● వ్యాపారవేత్తలు - ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి

● బీసీల స్వరానికి బలం చేకూర్చే సమయం ఇదే



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 18:** బీసీల హక్కుల సాధన, 42% రిజర్వేషన్ల అమలుకు బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌పై నెల్లికుదురు గెస్ట్ హౌస్‌లో కీలక సమావేశం జరిగింది. మండల వ్యాప్తంగా పార్టీ రంగు తేడాలు లేకుండా రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు, వ్యాపారులు, సాధారణ ప్రజలు ఈ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యతను చాటిచెప్పే ఈ ఆందోళనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.బీసీ జేఏసీ నాయకులు యాసం రమేష్, పెరుమాండ్ల బాబూగౌడ్, వారిపల్లి ఉప్పలయ్య, కుమ్మరికుంట్ల మౌనందర్, బొమ్మెర ఎల్లగౌడ్, సలుగు హనుమంతు నేతృత్వం వహించారు. ప్రజాసంఘాల ప్రతినిధులు ఇస్సాంపల్లి సైదులు, బిర్రు యాకయ్య, ఎండి సర్దార్ ,తదితరులు ఐక్యభావాన్ని వ్యక్తపరిచారు.

## రంగంపల్లి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు

● సీసీ కెమెరాలను ప్రారంభించిన మాజీ ఉపసర్పంచ్ ఓసుజాత నర్సింలు ముదిరాజ్

● దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు



**తొలి అక్షరం/ఫరక్ నగర్, అక్టోబర్ 17:** ఫరక్ నగర్ మండలం రంగంపల్లి గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావియ్యకుండా , దొంగతనాల నివారణకు రంగంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుజాత నర్సింలు ముదిరాజ్ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. తన సొంత నిధులతో గ్రామస్తుల రక్షణ కోసం నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని సుజాత తెలిపారు. రంగంపల్లి గ్రామ ముఖ్యవీధులలో ఈ నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఇకనుంచి గ్రామస్తులంతా ఎలాంటి ఆందోళన చెందకుండా తమ పనులను తాము చేసుకోవాలని ఎవరైనా కొత్తవారు గ్రామానికి వస్తే, అనుమానితులు గ్రామంలో తిరిగితే వారి కదలికలను సీసీ కెమెరాలు ఇట్టే పట్టేస్తాయని అన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల రంగంపల్లి గ్రామస్తులు మాజీ ఉప సర్పంచ్ సుజాత నరసింహులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాజ్ భవన్ ముట్టడి

● రేపటి రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** జనాభాలో సగం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హైదరాబాద్లోని రాజ్ భవన్ ముట్టడి సందర్భగా షాద్ నగర్ నుండి సిపిఎం పార్టీ నాయకులు ఎన్ రాజు,ఈశ్వర్ శ్రీను నాయక్,గోపాల్ తదితరులు బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని డిమాండ్ చేశారు. అదే రకంగా ఇక్కడున్న ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఆర్డినేన్స్ ను గవర్నర్ గారికి పంపడం జరిగిందని కానీ నేటి వరకు గవర్నర్ అట్టి ఫైల్ పై సంతకం చేయడం లేదని ఉద్దేశపూర్వకంగా బీసీలకు అన్యాయం చేయాలనే బిజెపి కుట్రలో భాగంగానే ఇక్కడున్న గవర్నర్ సంతకం చేయడం లేదని వారు వాపోయారు అదేరకంగా భారత ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ పై చర్చ చెరిపి భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.

## 42% రిజర్వేషన్ కోసం విద్యార్థులు మేము సైతం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత: జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

- జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** జాతీయ బీసీ సేన ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపిన విద్యార్థులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు ర్యాలీగా బయలుదేరడం జరిగింది అక్కడ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీ ఎత్తున బీసీ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తంగేడుపల్లి శంకర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ ప్యా ట శ్రీకాంత్ షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి యువజన అధ్యక్షులు అజయ్ యాదవ్ మల్లేష్ సందీప్ పాల్గొనడం జరిగింది.

## న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 17 :** మండలంలోని గున్నేపల్లి గ్రామంలో తొర్రూరు సివిల్ జడ్జి దామెర ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చట్టం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక అవగాహన కల్పించుకోవాలన్నారు చట్టానికి లోబడి ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ సలహాలపై సూచనలు సలహాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై పిల్లల రాజు తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులు ఇష్టపడి చదవాలి




**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 17:** మండల కేంద్రంలోని ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పల్ల వేణుమాధవరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు దిశ నిర్దేశంతో ముందుకు సాగాలని అప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దబడుతుం దన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు మెలకువలతో బోధిస్తేనే సులభంగా అర్థమవుతుందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ గుప్తా శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకి 42% రిజర్వేషన్ ఇవ్వాలిసిందే

- బీసీ నాయకులు కోడూరి భాస్కర్ గౌడ్



**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 17:** బీసీల న్యాయమైన డిమాండ్ ను కచ్చితంగా నెరవేర్చాలని. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కొండూరు భాస్కర్ గౌడ్. విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీసీ జనాభా తగ్గట్టుగా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని లేనియెడల. అన్ని స్థానిక సంస్థలలో, బీసీలు పోటీ చేసి గెలుస్తామని 75 సంవత్సరాలు అగ్రవర్ణాల పాలించారు, ఈసారి రాజకీయంగా, బీసీలకు రిజర్వేషన్ అవకాశం ఇవ్వాలనిఅన్నారు.

## రేపు రాష్ట్ర బందును అందరూ సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలి

- బిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు, పల్సం రాజు గౌడ్

**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 17:** రాజకీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు, మేమెంతో మాకంత ఎంపీ ఎమ్మెల్యేలో తో పాటు స్థానిక సంస్థలలో కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని. భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీ బీసీల అభ్యున్నతకై పోరాడుతాము అన్నారు. స్థానిక సంస్థలలో, అగ్రవర్ణాలు పోటీ చేస్తున్న స్థానాలలో, బీసీ ఎస్సీ ఎస్టీలు, పోటీ చేస్తాము అన్నారు,



## నేడు తెలంగాణ బంద్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జరిగే బంద్ ను విజయవంతం చేయాలని ఈ బందుకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తూ బీఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ పిలుపునివ్వడం జరుగింది. బీసీవాదాన్ని,భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చగా మార్చడం కొరకు అందరూ ఈ బంద్లో పాల్గొనాలని,కేంద్ర ప్రభుత్వం లాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యతిరేకిస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మూసివేయాలని ,పోలీసులు ఎవరు కూడా ఈ బంద్ను అడ్డుకునే ప్రయత్నం చేయొద్దని,రేపటి బంద్ బీసీల ఆకాంక్షగా మనం చూడాలని ఈ బంద్కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలపక్ష పార్టీ నాయకులను కోరుచున్నా ము! బిసి సోదరులు, నాయకులు , యువకులు ,భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాను.

## అందకారంలోకి ఎర్రన్నలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** ఆయుధం చేజారింది! అందకారంలోకి ఎర్రన్నలు....!అనగారిన వర్గాల ప్రజలు అండదండలు కోల్పోయారు మూగబోయిన ఎర్రన్నలు కామ్రేడ్ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ కమ్యూనిజం నిజం నుండి ఆవిర్భావించిందే నక్సలిజం ఎందరో మహా నుభావులు బానిసబతుకుల గురించి పోరాటం చేసి ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప దేశం.ఇప్పుడు అంతా అయిపోయింది మిగిలింది మాత్రం సంపన్నులు వాళ్ల క్రింద నలుగుతున్న పేద ప్రజలు ఇప్పటికీ.దేశ చరిత్రలో ఇది మరో అధ్యాయం సువర్ణ అక్షరాలతో లికించదగిన రోజు! ఎందరో గోప్ప గోప్ప చదువులు చదివి సమాజ మార్పుకోసం నక్సలిజంలో చేరారు.ఇప్పుడు అంతరించిన నక్సలిజం.పెన్నుకు బయపడని వాడు!గన్నుకు బయపడతాడు!ఇది షోషలిజం!నక్సలిజం!అంటున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు దామరోజు వీరాచారి.

## బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన బందులో బిజెపి పాల్గొని విజయవంతానికి కృషి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం తేదీ 18-10-2025 నాడు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కోసం, బీసీల హక్కుల కోసం బీసీ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చిన బంద్కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్రావు పూర్తి మద్దతు తెలియచేసారు.రాష్ట్ర పార్టీ సూచన మేరకు,జిల్లా నాయకులు మండల నాయకులు మీగ్రామాలలో బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన బంద్లో పాల్గొని ఈ యొక్క బంద్ను విజయవంతం చేయాల్సిందిగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ తెలిపారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కోరుతూ తెలంగాణ బందుకు మద్దతు

### - తెలంగాణ ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ అధ్యక్షుడు మేకల బాలు యాదవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** తెలంగాణ రాష్ట్ర బీసీల 42 శాతం రిజర్వేషన్ కోరుతూ శనివారం రోజున తెలంగాణ బందుకు మద్దతు తెలుపుతు,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలూ ప్రజలను మభ్య పెట్టే ఆలోచన చెయ్యకుండా సరైన నిర్ణయాన్ని ప్రకటించే వరకు మన ఆలోచనను గట్టిగా తెలియచేయాలి.యువత మన యొక్క భవిషత్తు గురించీ ఈ బంద్ పోరాటంలో స్వయంగా ముందు ఉండాలని తెలుపుతు తెలంగాణలో విద్యా సంస్థలు, యూనియన్లు,కార్యాలయాలు స్వచ్ఛంధంగా బంద్ను స్వాగతించి ముందుకు రావాలని తెలంగాణ ములాయం సింగ్ యాదవ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల బాలు యాదవ్ కోరారు.

## విద్యారంగ సమస్యలపై డీఈఓతో టీచర్స్ ఫెడరేషన్ నేతల భేటీ

**• ఉపాధ్యాయుల లోటు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్టీఎఫ్) నాగర్కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ హోదాలో మునగాల సతీష్కుమార్ డీఈఓ ఎ.రమేష్కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విద్యారంగానికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నదని, ప్రస్తుతం ఎస్ఎ%-%1 పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల నిష్పత్తి ఆధారంగా టీచర్ల నియామకంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డీఈఓ ని కోరారు.మునగాల సతీష్కుమార్ మాట్లాడుతూ...10 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు కనీసం ఒక ఉపాధ్యాయుడు, 10 నుంచి 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయిస్తే బోధనలో నాణ్యత పెరుగుతుంది.కొన్నిచోట్ల తక్కువ విద్యార్థులున్నా అధిక ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలను సమీక్షించి, తగిన మార్పులు చేయడం అవసరమని సూచించారు.ఈ విషయంపై డీఈఓ రమేష్కుమార్ స్పందిస్తూ,,, ప్రతి పాఠశాల స్థాయిలో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అంతేకాక, టీఎస్టీఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా మునగాల సతీష్కుమార్కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొండారెడ్డి పోషయ్య, అధ్యక్షులు సి.రమేష్, కోశాధికారి మంగులాల్, మహిళా అధ్యక్షురాలు షీలా మేడం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## పార్టీని కాపాడేందుకు ఆస్తులు అమ్ముకునీ కష్టపడినాను కానీ కాంగ్రెసు పార్టీ నన్ను మోసం చేసింది: కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** పార్టీని కాపాడేందుకు ఆస్తులు అమ్ముకున్నాను కానీ పార్టీ నన్ను మోసం చేసింది.సొంత పార్టీపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.బీఆర్ఎస్ నుండి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారు.నాతో పాటు బీజేపీ నుండి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారు నన్ను పక్కన పెట్టారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను,కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది,మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి మోసం చేసింది.నాకు మంత్రి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## యాదగిరి క్షేత్రంలో గొంగిడి దంపతుల పూజలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్,డిసిసిబి మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు గురువారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయంగా స్వాగతం పలికారు.అనంతరం గర్భాలయంలో శ్రీస్వామి అమ్మవార్లు దర్శించుకుని,వచ్చే నెల నవంబర్ 7వ తేదీన గొంగిడి సునీత మహేందర్ రెడ్డిల రెండవ కుమార్తె హర్షిత వివాహం నిహాంత్ తో జరగనున్న నేపథ్యంలో శ్రీస్వామి వారి పాదాల వద్ద మొదటి పత్రికను పెట్టి పూజలు నిర్వహించారు.శ్రీ స్వామివారిని దర్శించుకున్న గొంగిడి దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ప్రోటోకాల్ అధికారి రాజన్ బాబు శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, ఉన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తిపై దాడి చేసిన వ్యక్తిపై రాజద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

**• ఎమ్మార్పియస్,ప్రజాస్వామిక వాదులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జెస్టిస్ బీ ఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం రోజు ఆత్మకూరు(ఎం) మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు,ప్రజా స్వామిక వాదులు నిరసన తెలియజేసిన అనంతరం డిప్యుటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జెస్టిస్ బిఆర్ గవాయి మీద జరిగిన దాడి భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తిపై చట్టరిత్యా కఠిన శిక్ష వేయాలని ఎం.ఆర్.పి.ఎస్ తరపున కోరడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,రెడ్డి జేఏసీ పక్షానా మద్దతుగా ప్రజా స్వామిక వాదులు యాస ఇంద్రారెడ్డి,వి ఎచ్ పి యస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,ముప్పిడి మహేష్ మాదిగ,కదిరే దశరథ మాదిగ,గట్టు బాబు మాదిగ, సురేష్ మాదిగ,అనిల్ మాదిగ,ఎడ్ల రఘుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**• లింగయ్య మరణం హమాలీ సంఘానికి తీరని లోటు**

**• హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంపల్లెర్ల గ్రామ హమాలీ సంఘం కార్మికుడు గర్షకోట లింగయ్య మృతిచెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన హమాలీ సంఘం కార్మికులు.వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు లోడి శ్రీహరి మాట్లాడుతూ మాతో పాటు ప్రతీ పనిలో ముందు వుండే వారు కష్టానికే కన్నీళ్లు తెప్పించే వ్యక్తి మా నుండి దూరం కావడం చాలా బాధాకరం.వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారు హమాలీ సంఘానికి చేసిన సేవా మరువలేనిది.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు స్వామి,హమాలీ సంఘం నాయకులు గోపాల్, బాలయ్య,నర్సయ్య,కిష్టయ్య, అంజయ్య,అయిలయ్య, యాదయ్య,మచ్చగిరి, గోపాల్, ఉప్పలయ్య,అయిలయ్య, కుమార్,దశరథ,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీల బంద్కు షాద్నగర్ తాలూకా టీజేఏసీ మద్దతు

**• 42% రిజర్వేషన్ల అమలుతో స్థానిక ఎన్నికలు జరపాలంటూ విజ్ఞప్తి**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** బీసీ జేఏసీ పిలుపు మేరకు రేపు (18వ తేదీ) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న బంద్కు షాద్నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ) మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా టీజేఏసీ చైర్మన్ ఎం. జనార్ధన్ మాట్లాడుతూ,,,స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టబద్ధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి ప్రభుత్వం ఎన్నికలను వెంటనే నిర్వహించాలి. ఈ డిమాండ్తో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అతను మాట్లాడుతూ,,,అన్ని విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, హోటళ్ళు, సినిమా థియేటర్లు, పెట్రోల్ పంపులు, రవాణా సేవలు, ఆటోలు, బస్సులు, ప్రైవేట్ వాహనాలు బంద్లో భాగస్వామ్యం కావాలని కోరారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బంద్లో పాల్గొని షాద్నగర్ తాలూకా బంద్ను సంపూర్ణ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర నాయకులు టీజీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరుణాకర్, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్రాజ్ యాదవ్, టెలిఫోన్ వెంకటయ్య, జేఏసీ కోశాధికారి గోర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్కు వినతి పత్రం



**తొలి అక్షరం:వలిగొండ, అక్టోబర్, 17:** వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల అధికారి తహసిల్దార్ కు మండల అధ్యక్షుడు సలిగంజి బిక్షపతి మాదిగ మాదిగ దుబ్బ దానయ్య జిల్లా కో ఇన్చార్జి మాదిగ వినతి పత్రం అందజేశారు వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీహార్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వాతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి వారు డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయ్ బెంచ్ మీద లాయర్ల వాదనాలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగారికమైంది ఈ దాడి ప్రజాస్వామిక పూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిబ్బంతికి గురిచేసింది దళిత పీడత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అలాగే దాడికి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి అలాగే ఇలాంటి ఘటనాలు ఉన్నంత న్యాయ వ్యవస్థలో పునరావృత్వం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి ఈ డిమాండ్లను తక్షణమే పరిగణంలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్ పల్లెర్ల రామచందర్ మాదిగ జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మోత్కూరు శ్రీరాములు మాదిగ ఎదురుగట్ల యాదగిరి బుడగ జంగం నాయకులు ఎల్లంకి బాలయ్య మండల నాయకులు పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎఐసిసి అబ్జర్వర్ శరత్ రౌత్ జికి వినతిపత్రం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ జాతీయ అధ్యక్షులు డా,, సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా కమిటీ పక్షాన యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు వచ్చిన ఎఐసిసి అబ్జర్వర్ శరత్ రౌత్ జి కి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుచు అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరుచు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## సుప్రీంకోర్టు సిజెపై జరిగిన దాడికి నిరసనగా

# తహశీల్దార్ ఆఫీసు నిరసన ధర్నా

● సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపైన జరిగిన దాడిని ఖండిస్తున్నాం ● సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి ఎంమ్మార్పీఎస్,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ ● తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ ● సిజే గవాయి మీద జరిగిన దాడికి నిరసన తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజు యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదు అందుకే ఈ దాడికి పాల్పడ్డారు. ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ, దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం. అన్నిటికన్నా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా బావిస్తున్నాం. ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట మండల తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ మాదిగ,ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ,బూడిద భాను మాదిగ,పాపట్ల క్రాంతి మాదిగ,జంగా మచ్చి మాదిగ, చల్లూరి యాదగిరి మాదిగ,బిసీ నాయకులు శివరాత్రి స్వామి, అలకుంట్ల శ్రీను,బోదాసు లింగయ్య,శ్రీశైలం,శివరాత్రి శేఖర్,ఏమిలేష్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గస్తులైన గడీల నర్సింగరావు చారి స్వామి

● నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన ఇంద్రపాలనగరం మాజీ సర్పంచ్ కాటేపల్లి సిద్ధమ్మ యాదయ్య మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేష్





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17:** హైదరాబాద్ మంగళహాట్ గోడే కబర్ బస్తీ కి చెందిన గణాది శివ సత్తు శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఉపాసకులు గడీల నర్సింగరావు చారి గురువారం రాత్రి 12 గంటలకు హైదరాబాద్ తన స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. ఆయనకు రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి తన చిన్ననాటి నుండి మంచి అవినాభావ సంబంధాలు ఉన్నాయి. తన చిన్న నాటి నుండి నల్ల పోచమ్మ అమ్మవారి వాక్కు వచ్చిన నుండి ఇంద్రపాల నగరం గ్రామంలో కొలువై ఉన్న ముత్యాలమ్మ తల్లి నల్ల పోచమ్మ తల్లులకు ప్రతి సంవత్సరం శివసత్తులతో గ్రామానికి వచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించి ఒడి బియ్యం పోసి పండుగలు చేసేవారు తుమ్మలగూడెం గ్రామాన్ని ఇంద్రపాలనగరం గా పేరు మార్పు చేసి జాతర చేసిన సందర్భంగా తన వంతు సహాయ సహకారాలు అందించారు అదేవిధంగా గ్రామానికి చెందిన శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని నిర్మించి గ్రామానికి ప్రధాన ముఖద్వారాన్ని స్టార్చ్ ని కూడా ఏర్పాటు చేశారు ఆయనకు ఇంద్రపాలనగర గ్రామానికి చెందిన పని బాట్ల వారితో ఎనలేని సంబంధాన్ని ఏర్పరచుకొని గ్రామస్తులతో గ్రామ పెద్దలతో మంచి బంధుత్వ సంబంధాలు ఉన్నాయి ఆయన మరణ వార్త తెలిసిన మాజీ సర్పంచ్ కాటేపల్లి సిద్ధమ్మ యాదయ్య మరియు గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ఆయన భక్తుల సందర్శనార్థం హైదరాబాద్ తన నివాసంలో శుక్రవారం గడీల నర్సింగరావు చారి భౌతిక కాయాన్ని ఉంచారు శనివారం ఉదయం ఆయన అంత్యక్రియలు నిర్వహించబడతాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంద్రపాల నగరం మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేష్ నాయకులు మేడి అంజయ్య కంటేశ్వర్ రమేష్ రామచందర్ బైండ్ల పూజారులు చిన్నపాక స్వామి చిన్నపాక అచ్చయ్య చిన్నపాక విజయకుమార్ పాల్గొని నివాళులు అర్పించారు

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో రేపటి బందును విజయవంతం చేయాలి

● బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17:** బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రేపు నిర్వహించినున్న బీసీల వెనుకబడిన వర్గాలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న బంధు కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో రామన్నపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బీసీ జేఏసీ తో కలిసి బందును విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బద్దుల రమేష్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17:** నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని , ఏఐసీసీ జిల్లా పర్యవేక్షకులు బిశ్వరంజన్ మహంతి ను మర్యాదపూర్వకంగా కలిసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# బీసీల బందుకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు

● బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ జాగృతి ● తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** బీసీల రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడేందుకు కాంగ్రెస్, బీజేపీ లకు అర్హత లేదన్న ఆయన తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్ లో పాల్గొంటోంది.. అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్టు భావించాలా అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు పాస్ చేసి కేంద్రంపై కొట్లాడకుండా ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తామే ముందుండి బంద్ చేయిస్తామంటోంది. రెండు జాతీయ పార్టీలు బీసీ లను వంచిస్తున్నాయి.. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ముందుండి పోరాడుతున్న తెలంగాణ జాగృతి రేపు (శనివారం) పిలుపునిచ్చిన బంద్ కు సంపూర్ణ మద్దతునిస్తోంది ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# యువసత్తా లక్ష్మణ్ త్వరగా కోలుకోవాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● ఆదిత్య న్యూరో ఆసుపత్రిలో లక్ష్మణ్‌కు ఎమ్మెల్యే, పలువురి పరామర్శ



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** షాద్ నగర్ యువసత యూత్ కన్వీనర్ లక్ష్మణ్ కుమార్ న్యూరో సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయనను ఆసుపత్రిలో పరామర్శించారు. లక్ష్మణ్ కుమార్ కు బ్రెయిన్ స్ట్రోక్ కు సంబంధించి ఆసుపత్రి వైద్య వర్గాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులో ఎంతో కష్టపడి ప్రజా ఉద్యమకారుడుగా ముఖ్యంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకొనడంలో లక్ష్మణ్ కుమార్ సత్తా వేరేనని అలాంటి వ్యక్తి ఇప్పుడు ఆపదలో ఉన్నాడని తెలియడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వం తరఫున అదే విధంగా తాను కూడా పూర్తి సహాయ సహకారాలు అందించి అతను ఆరోగ్యంగా ఉండేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. స్థానిక వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. ఇలాంటి ప్రమాదం లేదని త్వరలోనే కోలుకుంటారని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. ఏదన్నా వైద్య సాయం ఇతర విషయాల పరంగా ఏ అవసరం వచ్చిన తనని సంప్రదించాలని ఆసుపత్రి వర్గాలను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు జంగా నరసింహా యాదవ్, చెంది తిరుపతి రెడ్డి బాలరాజు గౌడ్ కేకే కృష్ణ, పురుషోత్తం రెడ్డి, సుదర్శన్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/వలిగొండ అక్టోబర్, 17:** మాందాపురం వడ్ల కొనుగోలు కేంద్రంలో విధ్యుత్ తీగలు వేలాడుతు ప్రమాధకరంగా ఉన్నాయని రైతులు ఎమ్మెల్యేకు తెలియజేయడంతో విధ్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడి తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయని. కరెంట్ షాక్ తగిలే ప్రమాధం ఉందని వెంటనే తీగలు సరిచేయాలని తెలుపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వడ్ల కొనుగోల్లు జరగాలని అధికారులకు తెలిపారు.

## గో విజ్ఞాన పరీక్షల్లో సత్తాచాటిన రామన్నపేట కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17:** గో సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలు 2025 లలో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు వి. శరణ్ తేజ్ ( 8వ తరగతి) జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి, ఎస్.సింధు ( 9వ తరగతి) తృతీయ బహుమతి, కె గీతాంజలి, బి. ప్రణీత్ రెడ్డి కన్సోలేషన్ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు డి ఈ ఓ సత్యనారాయణ బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, మల్లేష్, అలీం, ప్రవీణ్ , పూనం దాస్, ఉమారాణి, మహాలక్ష్మి, లావణ్య, లక్ష్మీదేవీ, వినోద, ఫరియా, కరుణ, శ్రావణి, విజయలక్ష్మి, మమత, చైతన్య, శైలజ , టి లావణ్య , మాధవి ,బి. మమత, కవిత, ఉమారాణి , అనూష, రేణుక, కళ్యాణి తదితరులు విద్యార్థులను అభినందించారు



## ఘనంగా ఎంఆర్ రవిందర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జేఏవో ఎంఆర్ రవీందర్ జన్మదిన వేడుకలు ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల జిల్లా నాయకుల ఆధ్వర్యంలోఘనంగా జరిగాయి. ముందుగా డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో పూలమాలవేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు భువనగిరి డిఈ సంగం వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బొట్ల రాజేశ్వర్,ఎల్ దుర్గయ్య,ఏడిఈ ఆనంద్ రెడ్డి,ఏ ఈ సాయి కృష్ణ, కమర్షియల్ ఏ ఈ సదయ్య, సబ్ ఇంజనీర్ రవీందర్, జే ఏ ఓ మల్లేశం, జిల్లా నాయకులు శ్రీకాంత్, నరేష్, సిద్దేశ్వర్, పాల్గొన్నారు.

## పలువురు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డా. ర్యాకల శ్రీనివాస్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన గంజి శ్రీశైలం, వరిగంటి లక్ష్మీనర్సయ్య మరియు పేద ముస్లీం మైనారిటీ మహిళా యం.డి యాకుబ్ బీ అనార్యోంతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మైనారిటీ నాయకులు, యువకులు,పాల్గొన్నారు.

## రెడ్డి గుడి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న





**తొలి అక్షరం/గణపురం: అక్టోబర్18:** ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చిన మాట ప్రకారం ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ డైరెక్టర్ రెడ్డి గుడి ఆలయ పున ప్రతిష్టకు రావడం జరిగింది అదేవిధంగా ఎమ్మెల్యే ఘనపురం ఎమ్మార్వో ను పిలిచి రెడ్డి గుడి దేవాలయానికి సర్వే ప్రకారం ఎంత భూమి ఉంది మాకు తెలుపాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది ఎమ్మార్వో రేపు సాయంత్రం లోపు సర్వే పూర్తి చేసి మీకు పూర్తి డేటా అందిస్తానని ఎమ్మెల్యేకు చెప్పడం జరిగింది అదేవిధంగా ఘనపురం ప్రజాప్రతినిధులు అందరు కూడా పాల్గొనడం జరిగింది

## ఖప్రాయపల్లిలో పిపిసీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో పిపిసీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూల పొడి వెంకటేశ్వర్లు సహకార బ్యాంక్ చైర్మన్, బండ పద్మ ఐలయ్య సహకార సంఘం బ్యాంకు వైస్ చైర్మన్,అగ్రికల్చర్ ఏఓ సౌమ్య,సహకార సంఘం బ్యాంకు సెక్రెటరీ కొంతం లక్ష్మీ, బోరపట్ల శ్రీనివాస్ రెడ్డి,బోరపట్ల శోభ,కొంగరిస్వామి మంజుల, బద్దుల ముత్యాలు,బత్తుల రేణుక,కొంగరి సంతోష,బీసు నవీను,కొంగరి శేఖర్,కొంగరి ముత్తులింగం,సురేష్,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్న గోదాసు పృథ్వీరాజ్



తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17: యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికలో భాగంగా శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణ లో తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ తెలిపారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన అభిప్రాయ సేకరణకు కు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు సంజయ్ రౌత్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు. తానుఎన్ ఎస్ యుఐ లో యువజన కాంగ్రెస్‌లో పిసిసి కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని డిసిసి అధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## గవర్నర్ నిరంకుశ వైఖరిని ఖండించాలి: సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 17: 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపార్ట్మెంట్ కోరినప్పటికీ అపార్ట్మెంట్ ఇచ్చి చివరి నిమిషంలో రద్దు చేసుకోగా దానిని నిరసిస్తూ రాజభవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అపార్ట్మెంట్ కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో వెళుతున్న ఆటో... పల్సర్ బైకు (ఢీ)

**- కూలీ తారమ్మ మృతి- పలువురికి గాయాలు**



తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్. 17:16న ఉదయం 9 గంటల సమయంలో నరసింహుల పేట గ్రామానికి చెందిన దినసరి కూలీలు సుమారు 15 మంది కలిసి ఫకీరా తండాకు చెందిన ఆటో డ్రైవర్ అయినా భూక్య హరికిషన్ తండ్రి: నెహ్రూ అను అతని ఆటో నందు దంతాలపల్లి శివారులో పత్తి ఏరుటకు కూలీ పని నిమిత్తం వెళ్లిపోయారు. పని అయిపోయిన అనంతరం సాయంత్రం 05:30 గంటలకు తిరిగి నరసింహులపేటకు వస్తున్న క్రమంలో కొమ్ములవంచ శివారుకు రాగానే ఎదురుగా వస్తున్న పల్సర్ బైక్ ను సదరు ఆటో డ్రైవర్ అయిన హరికిషన్ అతివేగంగా నిర్లక్ష్యంగా ఆటో నడుపుతూ పల్సర్ బైక్ ను డీ కొట్ట గా నరసింహులపేటకు చెందిన ఎర్నం తారమ్మ భర్త: నంబయ్య , ఆవుదొడ్డి వినోద, మేకల సత్తెమ్మ , కొమ్ములవంచకు చెందిన నెల్లూరు సంతోష్ లకు తీవ్ర గాయాలవగా వారిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రి నందు చేర్పించగా వారిలో ఎర్నం తారమ్మకు తీవ్ర గాయాలయి సీరియస్ గా ఉండడం వల్ల వరంగల్ ఎంజీఎం కు తరలించే క్రమంలో చనిపోవడం జరిగింది. మృతురాలి కొడుకు ఎర్నం కరుణాకర్ తండ్రి: నంబయ్య ఫిర్యాదు మేరకు సదరు ఆటో డ్రైవర్ భూక్య హరి కిషన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సురేష్ తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులు ఆటో డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న మరియు చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ ఐ సురేష్ అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం మోసపూరిత ధోరణి

**● బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం నేడు జరిగే బంద్ను జయప్రదం చేయండి**

**● సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్,సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17: శుక్రవారం రోజున స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో బిజెపి మోసపూరిత ధోరణిని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద బిజెపి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇగ్బాల్ ,సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్ పాస్ చేసి గవర్నర్ వద్దకు పంపించినప్పటికీ సమ్మెత బిల్లును రాష్ట్రపతికి పంపించకుండా గవర్నర్ చేత తొక్కి పట్టించి నేడు బీసీలపై బీజేపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని ఆర్ఎస్ఎస్ మనువాద మూలాలు కలిగిన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీల వ్యతిరేక ప్రభుత్వమని ఈ సందర్భంగా వాళ్లు అన్నారు. కేంద్రంలో మంత్రి పదవులను వెలగబెడుతున్న మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి బండి సంజయ్ లు గవర్నర్ వద్ద ఉన్నారు. బిల్లును రాష్ట్రపతికి పంపించడంలో చెరువు చూపించకపోవడం వెనుక బిజెపి అసలు రంగు బయట పడుతుందని వారు అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు చట్టసభలను కూడా బీసీలకు 42% వాటా దక్కే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చొరచూపాలని 9వ షెడ్యూల్లో చేర్చి జనాభాలో 42 నుండి దాదాపు 50 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం దేహి అనే పరిస్థితులు నేటి రాజకీయ పాలకులు కల్పించాలని బీసీ అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ ఏడు శాతం ఉన్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం చూపిన చొరవ బీసీల విషయంలో ఎందుకు చూపలేకపోతున్నారు. వీధి ఆలోచన పద్ధతిలో ఉన్న మనువాద ముసుగు బయటపెడుతుందని వారు అన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసనలలో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తుందని నమ్మకం లేదని బీసీలకు42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్బండ వర్గాలు ముందుకు కదిలీ మతోన్మాదుల మెడలు వంచి సాధించుకోవలసిన అవసరం ఉందని ఇందులో భాగంగా రేపు జరుగుతున్న బందుకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని రిజర్వేషన్లను గవర్నర్ వద్ద బిల్లును తొక్కిపెట్టిన బిజెపి రేపు బందులో పాల్గొంటాం అని అనడం సిగ్గుచేటని బిజెపిలో ఉన్న బీసీ నాయకత్వం మనువాద బిజెపి నాయకత్వానికి వ్యతిరేకంగా తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, జూకంటి పౌలు,సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్,చేన్న రాజేష్ ,కాసుల నరేష్ ,బొమ్మకంటి లక్ష్మీనారాయణ, వడ్డేమాన్ విప్లవ్, గ్యార అశోక్, గ్యార భాస్కర్ ,ముదిగాడి లక్ష్మణ్, ఘనగాని మల్లేష్ ,చూడబోయిన యాదగిరి, చెక్క పరశురాములు, ఎండి ఖలీల్, బర్ల సిద్దులు, ఘనగాని రాజు ,ఎర్ర రాజు, మోరిగాడి అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్‌లో సీపీఆర్ అవగాహన సదస్సు

**● డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ**

**● డాక్టర్ అమృత జోసెఫ్ వైద్యాధికారి కొందుర్గు**





తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో ఆఫీస్ లో ఉదయం షాద్ నగర్ డివిజన్లోని వైద్య ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ వి .విజయలక్ష్మి మరియు డాక్టర్ అమృత జోసెఫ్ సి పి ఆర్ పైన అవగాహన కల్పించారు. సి.పి.ఆర్ అనగా కార్డియో పల్మరీ రిసర్కిటేషన్ అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. సి.పి.ఆర్ ప్రాసెస్ మూడు స్టెప్ ల ద్వారా చేయాలని చెప్పారు. **స్టెప్ 1:-** అన్ కాన్సియస్ లో పడి ఉన్న పేసెంటును ముందుగా చదునైన ప్రాంతంలో వెలికిలా పడుకోబెట్టాలి. అతనిలో ఎలాంటి కదలిక లేకపోతే, వెంటనే పల్స్ చూడాలి అని, వాస్తవానికి మేజర్ హార్ట్ ఎటాక్ అయితే పల్స్ దొరకదు, కాబట్టి మెడ వద్ద పల్స్ చూడాలి, ఒకవేళ అక్కడ కూడా పల్స్ దొరకలేదంటే హార్ట్ ఆగిపోయినట్లు గుర్తించాలి. **స్టెప్ 2:-** హార్ట్ ఆగిపోయినట్లు గుర్తించిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా సిపిఆర్ చేయాలి. మీ చేతిలో పేషెంట్ చాతి (గుండె మీద కాదు) మధ్య భాగంలో ప్రెస్ చేయాలి అని, ఇలా చేసేటప్పుడు మీ చేతులు బెండ్ కాకుండా స్ట్రైట్ గా ఉండేలా చూసుకోవాలి అని, చాతిని కనీసం ఐదు సెంటీమీటర్ లోతుకు వెళ్లేలా నొక్కాలి అని, నిమిషానికి కనీసం 80 నుంచి 100 సార్లు ఇలా ప్రెస్ చేస్తూ ఉండాలని చెప్పారు. **స్టెప్ 3:-** ఇలా ఒక్క నిమిషం చేశాక పల్స్ చెక్ చేయాలి పల్స్ దొరకకపోతే పేషెంట్ ముక్కు మూసి అతని నోటిలోకి మీ నోటితో ఆక్సిజన్ ఇచ్చే ప్రయత్నం చేయాలి అని, తర్వాత మళ్లీ సిపిఆర్ చేయాలని , ఇలా 20 నిమిషాల పాటు చేస్తూ ఉండాలి అని , ఇలా చేస్తే పేషెంట్ గుండె కొట్టుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. వాస్తవానికి హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈ సి పి ఆర్ చేస్తే మంచి ప్రయోజనం ఉంటుంది , మరి ఆలస్యం చేస్తే లాభం ఉండకపోవచ్చు , ఒకరు పేషెంట్ కు సి పి ఆర్ చేస్తుంటే , చుట్టూ ఉండేవారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా 108 గాని లేదా ఆ అంబులెన్స్ కి గాని ఫోన్ చేయాలి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి అని తెలియజేశారు. **నోట్:-** జె .శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ నేటి కాలం ప్రతి ఒక్కరూ కచ్చితంగా సి .పి. ఆర్ ప్రాసెస్ నేర్చుకోవాలని , దీనివల్ల ఆపత్కాలములో మరొకరి పరాలను కాపాడవచ్చు అని తెలియచేశారు. మీరు నేర్చుకున్న సి.పి.ఆర్ ప్రాసెస్ మీ చుట్టుపక్కల ఉన్న అందరికీ తెలియజేయాలని జె .శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డివిజన్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఎం.ఎల్ .హెచ్. పి . వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు డివిజన్లోని అందరూ ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలకు నిధులు మంజూరు

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**● నియోజకవర్గంలో ఐదు మండలాలకు రూ.3 కోట్ల 85 లక్షలు ● పాఠశాలలో ఇక మౌలిక సదుపాయాల రూపకల్పనకు శ్రీకారం**



తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17: విద్యావ్యవస్థలో సమూల మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లోని (కేజీబీవీ) విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో ఐదు మండలాలకు 3 కోట్ల 85 లక్షల పైచిలుకు నిధులు మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వివరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను ప్రకటించారు. నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం కేజీబీవీ పాఠశాలలో రూ.1కోటి 8 లక్షలు, కేశంపేట మండలంలోని కేజీబీవీ పాఠశాలకు 38.15 లక్షలు, కొత్తూరు మండల కేజీబీవీ పాఠశాలకు 38.15 లక్షలు, కొందుర్గు కేజీబీవీ పాఠశాలకు ఒక కోటి 58 లక్షల పైచిలుకు, జిల్లేడు చౌదరి కూడా మండల కేజీబీవీ పాఠశాలకు 42.12 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా 'మౌలిక సదుపాయాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అభ్యసన సామర్థ్యాలు పెంచడం, చదువులో వెనుకబడిన వారిని గుర్తించడం, పరీక్షలంటే భయం తొలగించడం, వారిలోని ఒత్తిడి తొలగించి అత్మవిశ్వాసం పెంపొందించడం, పరీక్షల్లో సత్ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కేజీబీవీ సిబ్బంది ముందుకు సాగుతున్నారనీ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నర్సింహులు, చలివేంద్రం పల్లి రాజు, గూడ వీరేష్ అప్ప,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ తాలూక అధ్యక్షుడు జాకరం చంద్ర శేఖర్, కొత్తూరు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనూర్ బస్వం , మహ్మద్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ డైరక్టర్ తిప్పిశెట్టి కర్ణకర్ ,నల్లమోని శ్రీధర్, మాధవులు యాదవ్, జెపి జయ ప్రకాష్ ,రావుల పెంటయ్య, తుమ్మల గోపాల్, కోడూరు రాములు,బసప్ప, మల్లేష్,కాంగ్రెస్ పార్టీ మహిళా నేత నాగమణి,బిసి సేన తాలూక అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప, జమల్ పూర్ చందూలాల్, జూపల్లి చంద్రశేఖర్, బిసి మహిళ నేత వరలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నేత శ్రీను నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నేత జాంగారి రవి, అన్మగల్ల రమేష్, రవి కుమార్, బిసి సేన మహిళ నేతలు తల్లోజు సౌజన్య, చెరుకు మమత, ఏలూరి వసంత తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బోరబండలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

**- భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చిన రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రా రెడ్డి**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 17: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా బోరబండ డివిజన్లోని 344 మరియు 354 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ తరఫున విస్తృత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రరెడ్డి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ప్రజలను కలుసుకుని,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. కేటీఆర్,మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రాంతీయ అభివృద్ధి కొనసాగించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి విజయం అవసరమని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బూత్ ఇంచార్జ్లు,మహిళా కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు మరియు అనేక మంది పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రాజ్ భవన్ ముట్టడికి తరలకుండా సిపిఎం నాయకులు అక్రమ అరెస్టు

- బీసీ రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి సరికాదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య






**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17:** బీసీ రిజర్వేషన్లపై గవర్నర్ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ రాజ్ భవన్ ముట్టడికి వెళ్లకుండా సిపిఎం నాయకులను అరెస్టు చేయడంఅప్రజాస్వామికం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని రాజ్ భవన్ ముట్టడికి సిపిఎం పిలుపునిచ్చిన సందర్భంగా రామన్నపేట మండలంలో సిపిఎం నాయకులు స్థానిక పోలీసులు ఉదయం నాలుగు గంటలకు ఇంటి వద్ద సుమారుగా 15 మంది మండల నాయకత్వాన్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగింది. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ రిజర్వేషన్లు అమలులో ఆటంకాలకు కేంద్రంలో ఉన్న బిజెపి ఏ కారణమని గవర్నర్ చేత బిల్లు ఆమోదం కాకుండా ఆపుతుందని మరోవైపు బందులో పాల్గొంటున్నారని విమర్శించారు బిజెపి ద్వంద వైఖరి సరికాదని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పై యుద్ధం ప్రకటించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్త బందుకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,నాగటి ఉపేందర్, భావనలపల్లి బాలరాజు, గాదె నరేందర్, మేడి గణేష్, వేముల సైదులు, మునికుంట్ల లేనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, పల్లె సత్యం, కునూరు మల్లేశం, ఆముదం ఆంజనేయులు,శానకొండ రామచంద్రం, అంతటి నరసింహ, సత్తయ్య, సాగర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కోనుగోలు చేస్తుంది: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 17:** రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు రామన్నపేట మండల కేంద్రంలోని, భోగారం, ఇంద్రపాలనగరం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బుక్యా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గుత్తా. నర్సిరెడ్డి బాచుప్పల తాజా మాజీ సర్పంచ్ బొక్క పురుషోత్తం రెడ్డి ఇంద్రపాలనగరం మాజీ సర్పంచ్ పూస బాల నరసింహ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశం నాయకులు రామిని రమేష్ బత్తుల కృష్ణజినుకల. ప్రభాకర్ జల్ల వెంకటేశం రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి ఏవో ఎజాజ్ అలీ ఖాన్ ఏపీఎం జానీ పంచాయతీ సెక్రెటరీ సైదిరెడ్డి ఆర్ఐ రాజేష్ కుమార్ జిపిఓ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర బీసీ బందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

**- నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబరు 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నుండి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధుకు బీసీ సంఘాల పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీసీలు అభివృద్ధి సాధించాలని సామాజికంగా రాజకీయంగా విద్య లో అధిక ప్రాధాన్యత బీసీలకు కల్పించాలని, పార్లమెంటులో ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పోరాడారు .మొదటి నుండి బీసీల అభ్యున్నతికి పాటుపడాలని బీసీల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మా నాయకుడు రాహుల్ గాంధీ వారి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గవర్నర్ వద్దకు బిల్లును పంపితే ఇప్పటివరకు బిల్లు పెండింగ్లో పెట్టారని, ఆయన అన్నారు.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల 42 శాతం బిల్లుని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లుని పాస్ చేయించాలని డిమాండ్ చేశారు.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ బీసీ ల పట్ల కపట ప్రేమ సవితి తల్లి ప్రేమ కురిపిస్తుందని ఆయన అన్నారు..10 ఏళ్ళ అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లని 10 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్దేనని ఆయన అన్నారు..బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే డిల్లీ వేదికగా కొట్లాడాలని బి ఆర్ ఎస్ నాయకులను డిమాండ్ చేసారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ నారాయణ రెడ్డి కీలక సమీక్ష
- మహిళా శక్తి రుణాలు, ఇటుకల పంపిణీకి కలెక్టర్ ఆదేశం
- నవంబర్ 1 నుంచి 100% మొక్కల నాటడం లక్ష్యం



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో స్పష్టమైన పురోగతిని చిత్తశుద్ధితో సాధించాల్సిందిగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులను పక్కాగా పర్యవేక్షించాల్సిందని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించదని స్పష్టం చేశారు.శుక్రవారం సముదాయం సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కలెక్టర్ ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపిఎమ్ లతో ఈ కార్యక్రమాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు, వనమహోత్సవం, ఎన్ఆర్ఈజిఎస్, పారిశుధ్యం, ఇందిరా మహిళా శక్తి వంటి అంశాలను చర్చించారు.కలెక్టర్ ఒక్కో మండలాన్ని ప్రస్తావిస్తూ మంజూరైన ఇళ్ల సంఖ్య, గ్రౌండింగ్ అయ్యిన ఇళ్లు, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లు, ఇంకా ప్రారంభం కానివి వంటి వివరాలను అడిగి, వెనుకంజలో ఉన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే బిల్లులు మంజూరు చేసి, తగిన తోడ్పాటును అందిస్తోందని గుర్తుచెప్పి, ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ప్రశ్నించారు.అంతేకాక, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపును వేగవంతం చేయాలని, నిరుపేదలకు డిఆర్డిఎ ద్వారా రెండు లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడానికి నిజమైన వారిని గుర్తించాలని, మహిళా సమైక్య గ్రూపుల ద్వారా మహిళా శక్తి రుణాలను అందించేందుకు, ఇటుకలు, సెంట్రింగ్ బాక్స్లను గ్రూప్లకు పంపిణీ చేయాలని సూచించారు.వనమహోత్సవంపై మాట్లాడుతూ, నవంబర్ 1 నుండి ప్రతి గ్రామం, మునిసిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, ఇన్స్టిట్యూట్లు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రగతి పార్కుల్లో నిర్దేశిత లక్ష్యాలను 100% పూర్తి చేసేలా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పరిశీలించడానికి ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. లక్ష్యాలను పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శ్రీలత, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ఓటీపి కంపల్సరీ: ఎఏఓ భాస్కర్

- ఈసారి నమోదు చేయని వారికి పత్తి విక్రయం పూర్తిగా నిలుపుదల
- కపాస్ కిసాన్ యాప్ ద్వారానే స్లాట్ బుకింగ్
- పంట వివరాల నమోదు కోసం మొబైల్ నంబర్ తప్పనిసరి
- ప్రతి రైతు తన క్లస్టర్ ఏఈవో వద్దే నమోదు చేసుకోవాలి
- నమోదు లేకుండా సీసీఐ కొనుగోలు అసాధ్యం
- రేపు ఉదయం 9 గంటలకు ఇనుగుర్తి రైతు వేదికలో కార్యక్రమం



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 18:** ఇనుగుర్తి రైతులకు ఎఏఓ భాస్కర్ అత్యవసర పిలుపునిచ్చారు. పత్తి పంట సాగు చేసిన ప్రతి రైతు తన పంట వివరాలను వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పత్తి కొనుగోలుకు ఈసారి కపాస్ కిసాన్ యాప్ ద్వారానే స్లాట్ బుకింగ్ అవకాశం ఉండబోతోంది.స్లాట్ బుకింగ్ జరగాలంటే రైతులు ముందుగా సాగుచేసిన పంట వివరాలను తమ క్లస్టర్ ఏఈవో వద్ద నమోదు చేయించుకోవాలని భాస్కర్ తెలిపారు. నమోదు సమయంలో సరైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వాలని, OTP కోసం ఆ నంబర్ అవసరం అవుతుందని పేర్కొన్నారు."ఇప్పుడే పంట నమోదు చేయకపోతే సీసీఐ పత్తి కొనుగోలు చేసే అవకాశం పూర్తిగా కోల్పోతారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వెంటనే వినియోగించుకోవాలి" అని భాస్కర్ అన్నారు.

# పెండింగ్లో ఉన్న రైతు భరోసా, రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు




**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 17:** పెండింగ్లో ఉన్న రైతు భరోసా 2 లక్షల రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో పట్టణ, మండల సంఘం నాలుగో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సీజన్లో రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని కానీ క్షేత్ర స్థాయిలో చాలా వరకు రుణమాఫీ కాలేదని పెండింగ్లో ఉన్న రుణమాఫీని చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. భూభారతి లో ఆర్ ఓ ఆర్, సాదా బైనాముల, ధరణిలో తప్పులు సరిచేసి, ప్రొబిటీషన్లో ఉన్న సర్వే నెంబర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల సీజన్లో కాంప్లెక్స్, యూరియా కొరత ఏర్పడుతుందని అలా కాకుండా ప్రభుత్వం ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధర అందేలా చట్టం చేయాలని కోరారు. ప్రతి సీజన్లో రైతులు ప్రకృతి వైపరీత్యాల రీత్యా అకాల వర్షాలతో నష్టపోతున్నారని అలా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వెంటనే కొనుగోలు చేపట్టాలని రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, పాల్వాయి రామ్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, నాయకులు గాయం వీరారెడ్డి, గోవింద్ రెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, ఊర్మిళ,అరుణ, చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు,సాయన్న, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ పై దాడి అనాగరికం: ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్టల సందీప్ మాదిగ

- దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి
- వేములపల్లి మండల తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన నాయకులు



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 17:** వేములపల్లిమండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుల పుట్టల సందీప్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి.పై విషయమై తమతో మనవి చేయునది ఏమనగా అక్టోబర్ 7,2025 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనాలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు.కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇరుగు యుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వలపు దాసు నాగయ్య, పెదమం ప్రసాద్ , పగడాల నాగయ్య పాల్గొన్నారు.

# బీసీ గళం ఒక్కటైతే దేశం వినక తప్పదు శనివారంనాటి బంద్‌ను చరిత్రగా నిలుపుదాం: తాడూరి సంపత్

- 42% రిజర్వేషన్ సాధనకే ఈ బంద్ ప్రతిజ్ఞ
- పార్టీలకతీతంగా బీసీలకు ఒక్కదారి - ఐక్యతే బలం
- కేంద్రాన్ని కదిలించేలా నిరసన జ్వాలలు రగిలిద్దాం
- ప్రజా పోరాటాన్ని విజయగాథగా మలచాలని పిలుపు
- బంద్‌తో బీసీ స్వరానికి నూతన దిక్సూచి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 18:** నెల్లికుదురు మండల కేంద్రంలో ఈరోజు జరగబోయే బీసీ బంద్ కేవలం ఆహ్వానం కాదు, ఆవశ్యకత అని మండల బీసీ నాయకుడు తాడూరి సంపత్ ఉద్ఘాటించారు. "మన హక్కుల కోసం మనమే నిలబడకపోతే మరెవరు నిలుస్తారు? 42 శాతం రిజర్వేషన్ కోసం మోగించే ఈ సామూహిక గర్జన దేశానికి చూపించాల్సిన సమయం వచ్చింది," అని ఆయన స్పష్టం చేశారు.పార్టీ జెండాలు అలమరల్లో పెట్టేసే రోజు రేపేనని, బీసీ సమాజం ఒక్క శబ్దంగా మారితే ఏ కేంద్రానికైనా వినక తప్పదని సంపత్ హితవు పలికారు. "పార్టీ, కులం, వర్గం అన్న విభజనలన్నీ తాత్కాలికయి మన హక్కులు శాశ్వతం. అందుకే రేపటి బంద్ బీసీ గౌరవానికి నూతన అధ్యాయం కావాలి," అని ఆయన పిలుపునిచ్చారు. శనివారం జరగబోయే బంద్‌ను ప్రజాసముద్రంలా మలిచి, కేంద్రానికి గట్టిగా హెచ్చరిక పంపాలని ఆయన పునరుద్ఘాటించారు. "ఇది బంద్ కాదు, బీసీ మేలుకొలుపు ఉద్యమం. మనం చెలరేగితే చరిత్ర వ్రాస్తుంది," అంటూ తాడూరి సంపత్ అన్నారు


# బీసీ బందును విజయవంతం చేయండి

● రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని పార్టీల ప్రజా సంఘాల పిలుపు




**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ సిపిఐ,నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ సిపిఐ, బిజెపి, పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్ టీఎస్ ఎమ్మార్పీఎస్ మేరు సంఘం,సర్వాయి పాపన్న మోకు దెబ్బ, గౌడ సంఘం రజక సంఘం, ముదిరాజ్ సంఘం, యాదవ సంఘం తదితర కుల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ టిఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మేరు సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ బిజెపి మండల అధ్యక్షులు నాయిని అశోక్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్ లు ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు ఈచ్చినప్పటికీ దానిని అమలుపరచుటలో అనేక వత్తిళ్లతో బీసీ వర్గాన్ని అణచివేస్తున్నారని తక్షణమే బిసి రిజర్వేషన్ అమలు పరిచేందుకు పార్లమెంట్లో చట్టం తీసుకురావాలని, భవిష్యత్తులో ఏ పార్టీలో ఉన్న బీసీ అనగారిన వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని తక్షణమే బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయ్యే వరకు దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఇప్పుడు నిర్వహించు బందును బహుజనులతోపాటు దళిత గిరిజన ప్రజాస్వామ్య హక్కులను కాపాడే ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజా సంఘాల కుల సంఘాల నాయకులు దేవన బోయిన వీరభద్రం, తోట సాంబయ్య , ఈదునూరి వెంకన్న,ఈదునూరి సాయికృష్ణ బొడ్డుపెల్లి రాజు, గై సంపత్, కదురు సాంబయ్య, శ్రీరంగం సంపత్, విజేందర్ బొమ్మెర బోయిన రమేష్,పొలిశెటి భాను సింగం ప్రశాంత్, షబ్బీర్ అన్వర్ ఈదునూరి ప్రభాకర్ పొడిశెట్టి సత్యం, తాళ్లపల్లి భాస్కర్, బండి ఐలయ్య,రామారావు, వీరస్వామి రాము,తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాలు మించి దగ్గితే తెమడ పరీక్షలు చేయించుకోవాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ అక్టోబర్ 17:** ఆమ్ ఇందిరా నగర్ సెంటర్ ను మరియు జగన్ కాలనీ వడ్డెర కాలనీలను సందర్శించి ఫ్రైడే డ్రైడేను పరిశీలించి శ్రీనివాస్ మాట్లాడుతూ 2 వారాలకు మించి దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయించుకోవాలని కోరినారు పరీక్షలో పాజిటివ్ వచ్చినచో టీబీగా పరిగణించాలని దానికి సరిపడా మందులను ఉచితంగా ప్రాథమిక ఉపకేంద్రం నుండి గాని లేదా ఆశ కార్యకర్త దగ్గర నుండి గాని తీసుకొని వాడాలని కోరినారు అలాగే దగ్గు వచ్చినప్పుడు మూతికి క్లాత్ గానీ మాస్ కానీ కట్టుకొని ఉండాలని తెలిపినారు టీబీ తుంపర్ల ద్వారా తగ్గినప్పుడు ఇతరులకు వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి కుటుంబ సభ్యులకు కానీ పిల్లలకి గాని దూరంగా ఉండి తగ్గాలని కోరినారు అలాగే మందులు వాడిన మూడు నెలలకు మరొకసారి తమల పరీక్ష చేయించుకొని పాజిటివ్ ఉందా లేదా అని నిర్ధారించుకొని డాక్టర్ గారిని సంప్రదించి మందులు వాడాలా లేదా అని నిర్ధారించుకోవాలని కోరినారు మందులను వాడేటప్పుడు బలమైన శక్తివంతమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపినారు టీబీ జబ్బు సోకినప్పుడు బరువు తగ్గడం నీరసం ఇలాంటివి ఉంటాయి కాబట్టి బలమైన ఆహారం తీసుకోవాలని తెలిపినారు కర్మన్ తప్పకుండా మందులు వాడితే తప్పకుండా జబ్బు నయమవుతుందని వారు తెలిపినారు కాబట్టి టీబీ రైతా సమాజం కోసం కృషి చేయాలని ఏఎన్ఎం లకు ఆశలకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందిఅనంతరం రెండు వారాలకు మించి దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయించుకోవాలి సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద ఏఎన్ఎం దీనదయావతి ఆశాలు కళావతి విజయ యశోద తదితరులు సిబ్బంది పాల్గొన్నారు

# పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప...

- బీసీ రిజర్వేషన్ కోసం బంధ్ విజయవంతం చేయాలి
- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్
- ప్రతి బీసీ బిడ్డ శాంతియుతంగా పాల్గొనాలి...



**తొలి అక్షరం/గణపురం:** బీసీ హక్కుల కోసం సాగుతున్న పోరాటం చరిత్రాత్మకమని, ఈ సారి వెనక్కి తగ్గే పరిస్థితి ఏదీ లేదని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. "పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప..." అని నినదిస్తూ, బీసీ రిజర్వేషన్ సాధనే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర బీసీ కుల సంఘాలు శనివారం (నేడు) 18న రాష్ట్ర వ్యాప్తంగా హామీ చేసిన బీసీ రిజర్వేషన్లను సాధించేందుకు బీసీ బంధ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బంధ్‌ను ప్రతీ బీసీ సోదరుడు, సోదరీమణి స్వచ్ఛందంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాసంఖ్యా నిష్పత్తి మేరకు బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్ తప్పదని అన్నారు. "ఇది మన బలం, మన ఐక్యత, మన వాదం ప్రభుత్వాలకు వెన్నులో వణుకు పుట్టించే రోజుగా మలచాలి" అని పిలుపునిచ్చారు. బీసీ సమాజం ఒకే వేదికపై కూడి, తమ హక్కుల సాధనలో ఏకమవ్వాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. తమ భవిష్యత్తు కోసం, రాబోయే తరం కోసం ఈ బంధ్‌ను శాంతియుతంగా, కానీ సంకల్పంతో జరపాలని ఆయన సూచించారు. "ప్రతి బీసీ బిడ్డ ఈ బంధ్‌లో భాగస్వామి కావాలి, మన బలాన్ని ప్రభుత్వం గుర్తించేలా చూపుదాం" అని ఆకుల సుభాష్ ముదిరాజ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కోటగుళ్ళకు పునర్జీవం... 55 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు

**జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**





**గణపురం, అక్టోబర్ 18 (తొలి అక్షరం):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోటగుళ్ళ చారిత్రక ఆలయాలకు తిరిగి కాకతీయుల నాటి వైభవం తీసుకురావాలని నిర్ణయించారు.శుక్రవారం ఆయన రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావుతో కలిసి కోటగుళ్ళలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయాన్ని సందర్శించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ "కోటగుళ్ళ ఆలయ సముదాయాన్ని అన్ని హంగులతో పునరుద్ధరించేందుకు రూ.55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. అదనంగా మరిన్ని రూ.25 కోట్లు అవసరమని డీపీఆర్ సిద్ధం చేశాం. ఈ ఆలయాన్ని జిల్లా గౌరవానికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు.అదేవిధంగా ఈ నియోజకవర్గంలోని పాండవుల గుట్టలు, కోడవటంచ, బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రం, మైలారం గుహలు వంటి చారిత్రక ప్రదేశాల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ, "ఎమ్మెల్యే సత్తన్న గారి సూచనల మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని దేవాలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇస్తాం" అన్నారు.కోటగుళ్ళ సందర్శన అనంతరం ఎమ్మెల్యే రెడ్డిగుడి ఆలయాన్ని సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. "రెడ్డిగుడి భూసర్వేను త్వరితగతిన పూర్తిచేసి నివేదిక అందించాలి" అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీడీ (ఇన్‌చార్జ్) నర్సింగ్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషితో కోటగుళ్ళ ఆలయ సముదాయం మరలా కాకతీయుల సాంస్కృతిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ బాట- 42% రిజర్వేషన్ల డిమాండ్‌కు ఘనపురం నుంచి మద్దతు



**తొలి అక్షరం/ఘనపురం (అక్టోబర్-18):** బీసీ బంద్‌కు గణపురం మండల బీఆర్ఎస్ పార్టీ పూర్తిమద్దతు ప్రకటించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు ఘనపురం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి శనివారం బీసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు మంజూరు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ వారి హక్కుల కోసం, అభివృద్ధి కోసం కీలక కదలికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యమం ద్వారా బీసీ వర్గాల జీవన స్థాయిని మెరుగుపరచడం, సామాజిక ఆర్థిక భద్రతను కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం ప్రజా సంక్షేమం పట్ల పార్టీ బాధ్యతగా భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు న్యాయం జరగాలని, బంద్ శాంతియుతంగా, సక్రమంగా సాగాలని రాజకీయ పక్షాలన్నీ ఏకాభిప్రాయంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు..

# పత్రికా స్వేచ్ఛను హరించలని చూడడం హేయమైన చర్య




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 17:** పత్రిక స్వేచ్ఛను హరించాలని చూడడం హేయమైన చర్య అని పాత్రికేయ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండించాయి. సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి పై, పాత్రికేయులపై అక్రమ కేసులను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్ సంఘాలు,రాజకీయపార్టీలు, కులసంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థిసంఘాలు, న్యాయవాదులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి ప్లకార్డులతో జిల్లా కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు చిత్తనూరి శ్రీనివాస్, మద్దినేని గుట్టయ్య, ఇరుకుల్ల కిరణ్ కుమార్, రాజకీయ పార్టీల నాయకులు మండలం వెంకన్న, రేషపల్లి నవీన్, కుల సంఘాల నాయకులు గుగ్గిల పేరయ్య, గుగులోతు కిషన్ నాయక్ సంఘాల నాయకులు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించాలని చూడడం హేయమైన చర్య అని ఇలాంటి విధానాలకు పాల్పడం సిగ్గుచేటు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి పత్రిక యాజమాన్యంపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో పత్రికల స్వేచ్ఛపై జరుగుతున్న దాడులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# ఎస్సార్ డిజె స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు

**- బాణ సంచాలు కాల్చిన ప్రిన్సిపాల్ జానీ**





**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 17:** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని ఎస్సార్ డీజే స్కూల్లో శనివారం నాడు ప్రిన్సిపల్ జానీ ఆధ్వర్యంలో దీపావళి పండగ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో 42% రిజర్వేషన్ కొరకు బందు పిలుపు



**తొలి అక్షరం/గంగాధర సెప్టెంబర్ 17:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజ కవర్గంచొప్పదండి నియోజకవర్గం ప్రజలకు తెలయచేయునది ఏమనగాతెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఈనెల 18వ తేదీన అంటే రేపు తెలంగాణ బందుకు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే ఈ బందుకు మద్దతు తెలుపుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు పిలుపుమేరకు చొప్పదండి నియోజకవర్గం లో అన్ని షాప్స్ అన్ని కళాశాలలు బందుకు మద్దతు తెలుపుతూ ఈ బందును విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అలాగే బీసీ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బీసీ, SC,ST,మైనారిటీ సోదరులు పాల్గొని ఈ బందుకు సహకరించగలరని కోరుతున్నాం. కొప్పుల వెంకటేష్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం.

# గంగాధర గోపాలరావుపల్లికి చెందిన వ్యక్తి అదృశ్యం

**తొలి అక్షరం/గంగాధర అక్టోబర్ 17:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గోపాలరావు పల్లికి చెందిన రాసూరి శంకరయ్య తండ్రి పాపయ్య, వయస్సు 53 సంవత్సరాలు, కులం మున్నూరుకాపు చెందిన వ్యక్తి అప్పుల బాధలు భరించలేక నిన్న 16/10/2025 ఉదయం 10 గంటలకు పనికి వెళ్తున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు, తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర SI వంశీకృష్ణ గారు తెలిపారు.

